# మిసిమి

చింతనాత్మక సారస్వతం



మాసపత్రిక, డిశంబరు, 2016 ₹30

ISSN 2454–4329

# మిసిమి

మాసపత్రిక

**"All that we are is the product of what we have thought"**
**- *Dhammapada***

**సంపుటి 27 డిసెంబరు సంచిక 12**

ప్రధాన సంపాదకుడు
*చెన్నూరు ఆంజనేయ రెడ్డి*

సంపాదకుడు
*వల్లభనేని అశ్వినీకుమార్*

సహాయ సంపాదకుడు
*కాండ్రేగుల నాగేశ్వరరావు*

సహకార సంపాదకులు
*డా. వోలేటి పార్వతీశం*
*కరుటూరి విజయ్*

సాంకేతిక సహాయకులు
పడవల ఉమాశంకర్, చేపూరి రమేష్,
మహమ్మద్ కుర్రముద్దీన్ జీ షాన్,
వేముల రాణి

*సంస్థాపక సంపాదకులు*
**రవీంద్రనాథ్ ఆలపాటి**

*Printed & Published by*
**Bapanna Alapati**
at **Kala Jyothi Process Pvt. Ltd.,**
1-1-60/5, R.T.C. 'X' Roads,
Musheerabad, Hyderabad - 500 020.
Ph. 040-27645536. Cell : 994 951 6567
E-mail : misimi_monthly@yahoo.in
misimi90monthly@gmail.com
www.misimimonthly.com
**e-magazine : www.kinige.com/misimi**
**facebook.com/misimimaasapathrika**
**https://twitter.com/MISIMIMONTHLY**

ప్రతి : ₹ 30/- సంవత్సరానికి : ₹ 360/-
విదేశాలకు ప్రతి : $ 3.00 సంవత్సరానికి : $ 36.00 (by Air Mail)

LIBRARY OF CONGRESS
LCCN 91-903060

ISSN INTERNATIONAL STANDARD SERIAL NUMBER INTERNATIONAL CENTRE
ISSN 2454-4329

YouTube : **Silver jubilee celebrations of MISIMI Telugu Monthly**


# ఈ నెల...


కమ్మతెమ్మెరలు .................................................. 5

తంజావూరు బృహదీశ్వరాలయ నిర్మాణ విశేషాలు - 4 ..... 7
- *డా. ఈమని శివనాగి రెడ్డి*

తెలుగు బెంగాలీ సాహిత్య సంబంధాలు. .................. 10
- *ముకుంద రామారావు*

తాళ్ళపాక తిమ్మక్క ............................................ 13
- *ఎ. సిద్ధయ్యనాయుడు*

రెండు సత్యాలు ................................................ 19
- *ఆచార్య చందుసుబ్బారావు*

విశిష్టాద్వైతం .................................................. 23
- *వక్కసట్ల వృషాధిపతి*

శక్తిభద్రుని ఆశ్చర్యచూడామణి ................................ 26
- *ప్రొ. రావినూతల సత్యనారాయణ*

గీతకార్మిక స్త్రీలు - సామాజిక విశ్లేషణ ....................... 34
- *ఎస్. శిల్పారాణి*

తెలుగు వ్యాకరణాలు - కారక పరిణామం ................... 38
- *ఎం. కాశీబాబు*

ప్రపంచ చరిత్రకు - ప్రత్యక్ష సాక్షి - 2 ...................... 43
- *ముక్తవరం పార్థసారథి - ఎ.కె.*

ధీమాన్యుడు ..................................................... 48
- *మిసిమి*

ఆరుద్ర - సినీవాలి - కావ్య నాటకం ........................ 54
- *డా. ఎమ్.వి. భారతలక్ష్మి*

పారూ - దేవదాకు నూరేళ్ళు ................................. 61
- *ప్రొ. ఎం. వెంకటేశ్వర్*

గిరిజనుల వస్తు సంస్కృతి .................................. 74
- *బొజ్జగాని భీమమ్మ*

సాగర్ విశ్వవిద్యాలయ సంస్థాపకులు - హరిసింగ్ గౌర్ ... 78
- *క్రాంతి కుమార్ జైన్ (తెలుగు : జనపన లక్ష్మి రెడ్డి)*

లక్ష పుస్తకాల లంకా .......................................... 85
- *డా. వెలగా వెంకటప్పయ్య*

గాథాచతుశ్శతి ................................................. 88
- *ఘట్టమరాజు అశ్వత్థనారాయణ*

ఏయెన్నార్ ఏమన్నారు? ...................................... 91


**చిత్రకారుడు :**

| | | |
|---|---|---|
| ***ముఖచిత్రం*** | : *సాస్కియా* | రెంబ్రాం (Rembrandt) |
| ***రెండవ అట్ట*** | : *మోజెస్ టాబ్లెట్స్* | |
| ***మూడవ అట్ట*** | : *రైటింగ్ ఆన్ ది వాల్* | |
| ***నాల్గవ అట్ట*** | : *క్రీస్తు సిలువ - మగ్దెలీనా* | |

*వివరాలు : 50 వ పుటలో...*

అట్టతో కలిపి 100 పుటలు

మద్రాసు మ్యూజిక్ అకాదెమీ గత తొంభై సంవత్సరాలుగా సంగీత ప్రియులకు ఎనలేని సేవలందిస్తోంది. శాస్త్రీయ సంగీతానికి పట్టుబట్టలు పెట్టి, పట్టం కట్టిన అకాదెమీ నిర్వాహకులు తొంభై శాతం తమిళులే. అటువంటి సంస్థకు కార్యనిర్వాహకులుగా తొలి తెలుగువానిగా శ్రీమాన్ పప్పు వేణుగోపాలరావును ఎలా ఎంపిక చేశారు? మొదటిసారి ఎన్నిక చేసిన తరువాత మరి రెండుమార్లు, ఒక్కసారికి మూడు సంవత్సరాల కాల పరిమితి, మరలమరల ఎంచుకున్నారు? మరి ఈ వివరాలు తెలుగువారమైన మనందరకూ తెలియవలసిందే – అందుకోసం ఈ నెల **మిసిమి** పుటలు 48, 49 చదవండి...

చంద్రునికి పదహారు కళలంటారు. కానీ మనకు పదిహేను మాత్రమే కనువిందు చేస్తాయి. ఈ మొదటి పదహారవ కళ – ఇరాన్‌లో మాత్రమే కనిపిస్తుంది. దానినే 'సినీవాలి' అంటారు. కానీ మనకు 'సినీవాలి' అంటే సినిమావాడుగా వాడుక అయిపోయింది. ఆరుద్ర రాసిన 'సినీవాలి' బహు ప్రక్రియల సమ్మేళనం –

అంతకంటే ఆశ్చర్యంగొలిపే – 'ఆశ్చర్య చూడామణి' కావ్య నాటకాన్ని సవివరంగా విశ్లేషించారు రావినూతలవారు.

రెండు చేతులతో సంపాదించి, చిల్లు కాణీ కూడా పోకుండా జాగ్రత్త చేసి సమస్తమూ సాగర్ విశ్వవిద్యాలయం స్థాపించటానికి, వృద్ధి చేయటానికి తన ధన ప్రాణాలను సైతం అర్పించిన హరిసింగ్ గౌర్ వివరాలు చదవండి.

అన్నమయ్యకు బిరుదులెందుకు? వారి ఇల్లాలు తిరుమలాంబ – తిమ్మక్క విరచిత 'సుభద్రా కళ్యాణం' తప్పక చదవవలసిన ద్విపద కావ్యం.

ద్వైతం, అద్వైతం అన్న మాటల సరసన, విశిష్టాద్వైతం కూడా పరిపాటిగా వినబడే మాటే. అయితే దాని వివరాలేమిటి? ఆ విశేషాలే వృషాధిపతి గారి వ్యాసంలో చోటుచేసుకున్నాయి.

సమాజంలో కొన్ని వర్గాల వారి జీవన శైలిని, ఈ కాలంలో ఉన్న మనమే గమనించటంలేదు. అందుకే గీత కార్మిక స్త్రీల జీవనశైలి, సామాజికపరంగా విశ్లేషిస్తూ ఒక పరిచయం వ్రాశారు ఎన్. శిల్పారాణి.

ఒకే రచన, అనేకసార్లు చలనచిత్రంగా రూపొందిచబడిన సందర్భం ఒక్కసారి మాత్రమే చోటుచేసుకుంది. ఆ ఘనతను దక్కించుకున్నది శరత్‌చంద్రుడు. వారి 'దేవదాసు' అనేక భారతీయ భాషల్లో చిత్రరూపం ధరించింది. వందేళ్ళు నిండినా ఇప్పటికీ కంట నీరు పెట్టించే దేవదాసు విషాదం ఆచార్య ఎం. వెంకటేశ్వర్ మనముందు ఆవిష్కరించారు.

డిసెంబర్ 15, 2016 నుండి హైదరాబాద్ బుక్ ఫేర్‌లో **మిసిమి**ని సందర్శించండి.

– సంపాదకులు

# కమ్మతెమ్మెరలు

✧ "... చెరుకువాడ వెంకట్రామయ్యగారు మొక్కపాటి నరసింహశాస్త్రిగారు రామ్మూర్తి సోదరులే అని వ్రాస్తే – అది సరికాదని, పతివాడ సూర్యనారాయణగారిని సంప్రదిస్తే సరియైన వివరణ తెలుస్తుందని వ్రాస్తూ మొక్కపాటి సుబ్బారాయుడుగారి, మొక్కపాటి రామ్మూర్తిగారి సోదరులు 'తారకం'గారు అని వ్రాశాను. ఈ విషయం ***మిసిమి*** అక్టోబరు సంచికలో *వేదిక* లో ప్రచురించారు. పతివాడ సూర్యనారాయణగారి వివరణతో సహా. అది చదివి రామ్మూర్తిగారి సోదరులు తారకం గారు అని తప్పు రాసినందుకు సిగ్గుపడ్డాను, సంతోషపడ్డాను. తారకం గారి గురించి తప్పు రాసినందుకు సిగ్గిల్లినా, పతివాడ సూర్యనారాయణగారు అందించిన సమాచారం చూసి చాలా కొత్త విషయాలు తెలిసి, సంతోషపడ్డాను. అయ్యా – అదీ సంగతి. వోలేటి పార్వతీశంగారు ***మిసిమి***లో సహకార సంపాదకులుగా కుదురుకోవటం పాఠకుల అదృష్టం. వారు వ్రాస్తున్న వ్యాసాలు, చేసిన ఇంటర్వ్యూ, నాణ్యతలో నిండా నిండి ఉన్నాయి. వారి రచన ***మిసిమి*** లో ప్రతి నెలా వస్తే బావుణ్ణు...."

– ***భమిడిపాటి జగన్నాథరావు,*** *నాగపూర్*

✧ "... నవంబర్ – 2016, ***మిసిమి*** ఇళయరాజా బొమ్మలతో వెలిగిపోయింది. డా. రావినూతల సత్యనారాయణ గారి *శరత్ జీవితం,* శరత్ జీవిత చరిత్ర చదివిన అనుభూతినిచ్చింది. శ్రీ ముకుంద రామారావు గారి *శరత్ గురించి శరత్ మాటల్లో* బాగుంది. దానికి కొనసాగింపుగా ఈ నాలుగు మాటలు – శరత్‌బాబు వద్దకు కొందరు మహాశయులు వచ్చి 'మీరు రవీంద్రునికంటే చాలా గొప్పవారు. ఆయన రచనలు మాకేమీ నచ్చవండి! మీవి మాకు బాగా తెలుస్తాయి' అంటే, అందుకు ఆయన ఉబ్బితబ్బిబ్బు కాక వారితో ఇలా సమాధానం చెప్తుండేవాడు – 'నిజమే, నేను గొప్పవాణ్ణి. నేను మీకై వ్రాస్తే, ఠాగూరు నాలాంటివారికై వ్రాస్తారని' సమాధానమిచ్చారు. రవీంద్రుణ్ణిగాని, బంకించంద్ర గాని శరత్ ఎప్పుడు కలుసుకోలేదు అని ముకుంద రామారావు గారు వ్రాసినారు. కానీ ఇది నిజం కాదు. ఇద్దరూ సమకాలికులే, ఉద్దండులే. కలుసుకోకుండా ఎలా ఉండగలరు!....."

– ***దేవులపల్లి కృష్ణమూర్తి,*** *నకిరేకల్, నల్గొండ జిల్లా*

✧ "... ***మిసిమి*** నవంబర్ – 2016 సంచిక చదివాను. ***మిసిమి*** చాలా మంచి విలువైన వ్యాసాలు వస్తున్నాయి. ధన్యవాదాలు. ఈ సంచికలో అమెరికా నుండి ప్రముఖ హేతువాది, మానవవాది అయిన నరిశెట్టి ఇన్నయ్య గారు వ్రాసిన *అమెరికాలో పర్యటించిన తెలుగు మానవాదుల విశిష్ట కృషి* అన్న వ్యాసం బాగుంది. కానీ ఈ వ్యాసంలోని వివరాలు అమెరికాలో మానవవాద ప్రచారం కోసం అధికారికంగా లేదా ప్రత్యేకంగా అక్కడ మానవవాదుల ఆహ్వానం మేరకు అమెరికా వెళ్ళిన మానవవాదులకు మాత్రమే పరిమితమైతే బాగుండేది. ఆవుల గోపాల కృష్ణమూర్తి, ఆవుల సాంబశివరావు, ఎం.వి. శాస్త్రి, గోరా, లవణం, సంజీవదేవ్, ఆలపాటి రవీంద్రనాథ్, రావిపూడి వెంకటాద్రి, బాబు గోగినేని అలా వెళ్ళినవారేనని ఇక్కడ లభ్యమవుతున్న సమాచారం. వీరు అమెరికాలోని యూనివర్శిటీలలో ప్రసంగాలు చేశారు. ప్రముఖులతో చర్చలు జరిపారు. టి.వి.లలో, రేడియోలలో చర్చలలో పాల్గొన్నారు. వారి ప్రసంగాల సారాంశంకానీ, పాఠం కానీ ఇక్కడ తెలుగువారికి ఇన్నయ్య గారు అందజేస్తే బాగుంటుంది. ఇన్నయ్య గారి వ్యాసంలో పైన పేర్కొన్నవారితో పాటు అమెరికాలో ఉన్న తమ కొడుకులను చూసేందుకు, అమ్మాయి బారసాలలకు, మనవళ్ళను ఎత్తుకోవడానికి అమెరికా వెళ్ళిన ప్రతి ఒక్కరినీ చేర్చడం నిజంగా పైన పేర్కొన్న మానవవాద ఉద్యమానికి ఎంతో కృషిచేసిన వారిని కించపరచడమే అవుతుందేమో! భారతదేశంలో బినామి హేతువాద సంఘాలు నడిపి తమ ఇండ్లలో సత్యనారాయణ వ్రతాలు, కొడుకులకు మంత్రాలతో పెళ్ళి చేసినవారు, ఆంగ్లం అంత బాగా రానివారు కూడా అమెరికాలో ఏమి హేతువాదాన్ని, మానవవాదాన్ని ప్రచారం చేస్తారు? ఎలా చేశారు? చేశామని ఎక్కడైనా చెప్పుకుంటే చాలా హాస్యాస్పదం......"

– ***నార్నె వెంకటసుబ్బయ్య,*** *అధ్యక్షుడు, ఎ.పి. హేతువాద సంఘం, ఒంగోలు*

✧ "... బొజ్జా అప్పలస్వామి 'బ్రహ్మసమాజం' సభ్యులు. వీరికి గురుతుల్యులు దేవులపల్లి కృష్ణశాస్త్రి, తారకం గార్లు. ఇద్దరూ 'బ్రహ్మసమాజం' మూలస్తంభాలే. బొజ్జా అప్పలస్వామి తరువాతి కాలంలో తన కుమారులకు గురువుల పేర్లే పెట్టారు. ఒకరు కృష్ణశాస్త్రి మరొకరు తారకం. కృష్ణశాస్త్రి కాంగ్రేగుల నాగేశ్వరరావుకు అమలాపురంలో సహాధ్యాయి. వీరు అమలాపురం ఎస్.కె.బి.ఆర్. కాలేజీ విద్యార్థులు. బొజ్జా తారకం 'పద్మశ్రీ' బోయి భీమన్న కుమార్తెను వివాహం చేసుకున్నాడు. వీరి కుమారుడు రాహుల్ బొజ్జా ప్రస్తుతం హైదరాబాద్ కలెక్టర్. ఆ విధంగా రామ్మూర్తిగారితో మొదలైన ఈ ఉదంతం ఇక్కడితో పూర్తి చేస్తున్నాం......"

***– పతివాడ సూర్యనారాయణ,*** *రాజమహేంద్రవరం*



పండుగ మురిపెం

✧ "... *పరిశోధకులకు కరపత్రం* వేదికగా శ్రీ గొల్లపూడి మారుతీరావు ఈ తరానికి మహోపకారం చేశారు. మా తరం ఎరగని ఎంతోమంది వాగ్గేయకారుల (సంగీత విద్వాంసుల)ను వారి సాహిత్య సేవలోని తెలుగు సంకీర్తనలను, తెలుగు 'నుడికారా'న్ని, పరాయి భాషావేత్తలైన వాగ్గేయకారులు 70, 80, 120 సంవత్సరాల క్రితం నుంచి వారు ప్రేమించి, ఎలా కచేరీలు చేసిందీ గొల్లపూడి వారు ఈ వ్యాసంలో మాచేత చదివించారు. రావి భారతీదేవి *చాళుక్యరాజులు* అన్ని తరాల చరిత్రను కూలంకషంగా తరం నుంచి తరానికి పొందుపరచి అందించిన కథ. ఈ చరిత్ర అభయకారులకు భాషాభిమానులు ఎంతో ఉపయోగం. చరిత్ర పరిశోధకుడు శివనాగిరెడ్డి *తంజావూరు బృహదీశ్వరాలయం* గురించి ఇచ్చిన వివరణ మా గుండెలను హత్తుకుంది. మీ ***మిసిమి*** వ్యాసాలు, సంకలనాలు మా తరానికి ఒక వైవిధ్యమైన సమాచార, విజ్ఞాన వేదికలుగా కలకాలం వెలుగొందాలని ఆకాంక్షిస్తున్నాను. వెయ్యినొక్క కొవ్వలి నవలల పరిశోధకుడిగా ఆనందిస్తూ – వైవిధ్యాన్ని, వారి కుమారుల ఆంతరంగిక మనోభిష్టాన్ని స్వీకరించి, ప్రపంచ నవలా సాహిత్య నిధి, మకుటం లేని మహారాజుగా నిలబడ్డ సహస్ర కిరణుడు మా కొవ్వలికి జేజేలు పలికుతూ, తెలుగు పాఠకులకు సాహిత్యాభివందనాలు...."

***– లింగాల రామతీర్థ,*** *హైదరాబాద్*

✧ "... అక్టోబరు ***మిసిమి*** మిసమిసలాడుతూ ఎదవిందు చేసింది. ధన్యవాదాలు. కానీ అట్టమీద బొమ్మలను వివరిస్తూ మరణశాస్త్రం బొమ్మ సంగతి మాత్రం మరచిపోయారు. 'తెలుగు నాటకంలో రచయిత్రుల పాత్ర' వ్యాసం ***మిసిమి*** స్థాయిని అందుకోలేకపోయింది. 'నాటక రచయిత్రులు లేరు' అంటూనే కనకాంబ దగ్గర్నుంచి భవానీదేవి గారిదాకా జాబితా ఇచ్చారు. తెలుగు సాహిత్యంలో తొలి తెలుగు రచయిత్రి మొల్ల కాదు, తాళ్ళపాక తిమ్మక్క. ఈమె *సుభద్రా పరిణయం* కావ్యం రాశారు. ఇలాంటి అసంగతాలు వ్యాసం అంతా కొల్లలుగా ఉన్నాయి. అవన్నీ రాస్తే సుదీర్ఘ గ్రంథం అవుతుంది. కనుకనే క్లుప్తత....."

***– డా. ఎమ్. పురుషోత్తమాచార్య,*** *నల్గొండ*

తనటాలజీ అంటే మరణశాస్త్రం – అంటే మృత్యువు గురించి శాస్త్రపరంగా అధ్యయనం చేయటం. అందులో భాగంగా



శారీరక మార్పులు – మృత్యువు సంభవించే సమయంలో శరీరం లోనయ్యే మార్పులు – తరువాత మరణ కారణాలను విశ్లేషించే సమయానికి (బొమ్మలో మాదిరి) అవయవాలు లోనయ్యే అవస్థలు – రెండోది నిర్దుష్ట ప్రమాణాలతో పరిశీలించటం – అంతేకాకుండా ఈ మరణం మానసికమైన, సహజపరంగా తీసుకువచ్చే మార్పుచేర్పులను విశ్లేషించే శాస్త్రంగా పరిగణించవచ్చు. పై బొమ్మలో 'శవపరీక్ష' జరిపి – గుండె బైటికి తీసి, పరిశీలిస్తున్న వైద్యుని ఏకాగ్రత అధ్యయనం చేయాలనిపించే ఈ 'ఆటోప్సి' బొమ్మ 1890లో ఎన్‌రిక్ సైమన్ (Enrique Simonet) వేశాడు.

*- ఎ.కె.*

# తంజావూరు బృహదీశ్వరాలయ నిర్మాణ విశేషాలు - 4

*- ఈమని శివనాగి రెడ్డి*



ఆలయ ప్రవేశ మండపం

**ఆలయ రూపురేఖలు - నిర్మాణ కౌశలం :**

క్రీ.శ. 985 నుంచి క్రీ.శ. 1014 వరకు పాలించిన మొదటి రాజరాజ చోళుడు, విశాలమైన భూభాగానికి రాజై, రారాజై, చక్రవర్తి అయినందున, తన ప్రభుత్వానికి చిహ్నంగా అంతే గొప్పగా ఉండేట్లు బృహదీశ్వరాలయ నిర్మాణం చేపట్టారు. అంతకు ముందున్న చాళుక్య, పల్లవాలయాలు కేవలం మూడు అంతస్తులకే పరిమితం కాగా, తాను నిర్మించబోయే బృహదీశ్వరాలయాన్ని 15 అంతస్తుల అత్యున్నత ఆలయంగా తీర్చిదిద్ది భరత ఖండంలో మరో మేరుపర్వతాన్ని సృష్టించాలనుకొన్నాడు. అందుకనే మున్నెన్నడూ లేనట్లుగా 198.0 అడుగుల ఎత్తును నిర్ణయించాడు. 242 మీటర్ల పొడవు, 121 మీటర్ల వెడల్పుగల ప్రాకారంలో నాలుగువైపుల నుంచి ప్రవేశ మార్గాలున్న బయటి గోడతోనున్న గర్భాలయం ముందు చిన్న అర్థమండపం, ముఖమండపం, మహామండపం, రపవేశ మండపం, ధ్వజస్తంభం, నంది మండపం, ద్వార గోపురంలతో నిర్మింపబడింది. అంతేకాదు, గర్భాలయం దాటిన తరువాత అటూ ఇటూ మెట్లమార్గం, అమ్మవారి ఆలయం నటరాజ మండపం, గణపతి ఆలయం, కరువూర్ దేవర్ ఆలయం, సుబ్రహ్మణ్యాలయం, చండికేశ్వరాలయ, 34 ఉపాలయాలతో లోపలి ప్రాకార మండపం (తిరుచుట్టుమాల)లతో నిర్మించబడింది.

ఆలయ నిర్మాణ దశలను పరిశీలిస్తే, క్రీ.శ. 1000 ప్రాంతంలో ప్రారంభమైన దేవాలయం, 1901లో కరువూరు దేవాలయ నిర్మాణంతో ముగిసినట్లు తెలుస్తుంది. క్రీ.శ. 1008 నాటికి గర్భాలయం, మీద బృహదీశ్వర విమాన నిర్మాణం పూర్తైంది. మొదట రాజరాజు, క్రీ.శ. 1010 ఏప్రియల్ 22, (తన 25వ పాలనా సంవత్సరం 275వ రోజు)న శ్రీ రాజరాజేశ్వరుని ఆలయ శిఖరంపైన 3083 పలాల బరువున్న బంగరు కలశాన్ని ప్రతిష్ఠించి, ఆలయాన్ని ప్రారంభించాడు.

బృహదీశ్వరాలయంగా సంస్కృతంలోను, వెరువుడైయారు ఆలయమని తమిళంలోనూ పిలువబడుతున్న ఈ ఆలయం, 1792లో థామస్ మరియు విలియం డేనియల్ అనే ఇద్దరు కళాకారుల చొరవతో ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. 1858లో లిగ్నేయిస్ ట్రిపే మొదటసారిగా ఆలయాన్ని ఛాయాచిత్రాల్ను బంధించాడు. అటు తరువాత అనేకమంది పరిశీలించినా, 1931లో ఆలయంలోని వర్ణచిత్రాల ఉనికిని కనిపెట్టిన తరువాత, ఈ ఆలయం చాలా ప్రచారంలోకొచ్చింది.

అయితే ఆర్. నాగస్వామి ఆలయము క్రీ.శ. 1010 నాటి రాజరాజ చోళుని కొత్త శాసనం కనుగొనటంతో ఆలయ నిర్మాణం వెనుకగల ఉద్దేశం బయటపడింది. ఆలయంలో బయటపడిన శివపార్వతుల కంచు బొమ్మపైనగల ఈ శాసనంలో శివుణ్ణి మహామేరు విటంకరే అనిపించారు. మహా మేరుపర్వతం పైన శివుడు, పార్వతి, గణేశ, సుబ్రహ్మణ్యంతోపాటు సూర్య, చంద్ర, వృషభ, కుబ్జగుణం, ఒక చెట్టు ఉన్నాయి. ఇలా మేరుపర్వతంపైన శివుని పరివారం మలచిన మరో జాతి శిల్పంగానీ, కంచు బొమ్మగానీ, ఇంతవరకూ బయల్పడలేదు. దొరికిన మరో బొమ్మ పైన దక్షిణ మేరు విటంకరే (ఆడవల్లార్) అని పేర్కొనటంవల్ల రాజరాజు, మేరుపర్వతాన్ని పోలిన విమానాన్ని నిర్మించాలన్న తలంపు కలిగి ఉండేవాడని తెలుస్తుంది. మేరు, బంగారు కాంతులీనే పర్వతం కాబట్టి, రాజరాజు బృహదీశ్వరాలయ విమానాన్ని, 2,926 1/2 కలంజుల బరువుగల బంగారు రేకులతో తాపడం చేయించినట్లు క్రీ.శ. 1010 నాటి బృహదీశ్వరాలయ శాసనంలో ఉంది. గర్భాలయం

ముందున్న చిన్న మంటపాన్ని నిష్క్రమణ మండపమనీ, దానిముందున్న మండపాన్ని అగ్రమండపమనీ దాని ముందున్న మండపాన్ని స్నప్న మండపమనీ పిలుస్తున్నారు. జరిగిన పరిశోధనలు, ఆలయంలోని అధిష్ఠాన్ని నిర్మించగానే, బృహదీశ్వర లింగాన్ని ప్రతిష్ఠించారనీ (అంత పెద్ద పరిమాణమున్న శివలింగం ద్వారంలో నుంచి పోవటం కష్టంగాబట్టి) అటు తరువాతే గర్భాలయ గోడలు, కవుయి, శ్రీ విమాన నిర్మాణం జరిగిందని తెలియజేస్తున్నాయి.

ఆలయం చుట్టూ గల ప్రాకారాన్ని రాజరాజ, ఆగమశాస్త్రం ప్రకారం, తన దండనాయకుడైన శ్రీకృష్ణన్ రామన్ ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్మింపజేశాడు. ప్రాకారం లోపల దిక్పాలురు, గణేశలాంటి పరివార దేవతల రాతి, పంచలోహ విగ్రహాలను ప్రతిష్ఠించారు. శాసనాలు కళ్యాణ సుందర, పతంజలి, చండికేశ్వరుల ప్రస్తావన ఉంది. బృహదీశ్వరాలయాన్ని రాజరాజ చోళుడు క్రీ.శ. 1010లో నిర్మించగా, అమ్మవారి ఆలయాన్ని క్రీ.శ. 1400 లో ఒక పాండ్యరాజు, సుబ్రహ్మణ్య దేవాలయాన్ని క్రీ.శ. 16వ శతాబ్దంలో తంజావూరు నాయిక రాజులు, గణేశ ఆలయాన్ని మరాఠా పాలకుడైన షెర్ఫోజీ క్రీ.శ. 1798లోను, కరువూరే దేవీరు ఆలయాన్ని క్రీ.శ. 1901లోనూ నిర్మించారు.

ఇంతటి విలక్షణ, విశాల, అత్యున్నతమైన తంజావూరి బృహదీశ్వరాలయం సముదాయాన్ని 1922వ సంవత్సరంలో కేంద్ర పురావస్తు సంస్థ, రక్షితకొట్టంగా ప్రకటించి, నిర్వహణా బాధ్యతను, చేపట్టి 1940 వ సంవత్సరం తరువాత, ఆలయ పరిరక్షణ చర్యలను తీసుకొంది. తరతరాలుగా, నిర్వహణాపరమైన నిర్లక్ష్యంవల్ల శ్రీ విమానం నుంచి నీరు కారటం మొదలైంది. పైన పెరిగిన మొక్కలవల్ల, సున్నపుగార ఉండిపోయి, ఇటుకలు బయటపడినాయి. సాధ్యమైనంతవరకు, ఆలయ కవుల, గోడ భాగాల నుంచి నీరు లోనికి చొరబడకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. విమానం, గోపురాల పై అంతస్తులకు వెళ్ళటానికి అడ్డంగా ఉన్న కొయ్య దూలాలను తొలగించారు. తరువాత కాలంలో, ప్రాకారం గోడలమీద, రెండు గోపురాల మధ్య కట్టిన ఇటుక గోడలు, చోళ వాస్తు కళకు భిన్నంగా ఉండటాన, వాటిని కూల్చేశారు. తద్వారా రాతిగోడల పైగల అనేక శాసనాలు బయటపడినాయి.

నాయక రాజుల కాలంలో కట్టిన కోట, తవ్విన కందకంవల్ల ఆలయ ప్రాకారం చుట్టూ మట్టి విపరీతంగా పేరుకుపోయి, వాస్తు కట్టడాలు, శిలాశాసనాలు కనుమరుగైనాయి. ఆ మట్టిని తొలగించి, శిల్పాలు, శాసనాలను వెలికితెచ్చారు. సుబ్రహ్మణ్య స్వామి దేవాలయం చుట్టూగల మట్టిని తీసిన తర్వాత ఆలయానికిగల రాతిచక్రాలు, లాగుతున్న గుర్రాలు బయటపడి, సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం, రథాకారంలో నిర్మింపబడిందని తెలిసింది. అలాగే, ఆలయం లోపల, నాట్యకరణాలున్న గ్యాలరీలు కల మెట్లను సరిచేయటంవల్ల, నాట్యకారిణులను పరిశీలించటానికి వీలుచిక్కింది. నంది మండపంలో నాయక రాజుల నాటి చిత్రకళ గల దూలాన్ని పరిరక్షించి, చిత్రకళను కాపాడారు. ఈ క్రమంలోనే, గర్భాలయం లోపల, చుట్టూగల అనేక వర్ణచిత్రాలు వెలుగులోకొచ్చాయి. నాయక రాజుల చిత్రకళను తొలగించి, చోళుల చిత్రకళను కాపాడుకోగలిగారు. తొలగించిన నాయక రాజుల చిత్రకళ ఖండాలను ఆర్ట్ గ్యాలరీలలో భద్రపరిచారు. 242 మీటర్ల పొడవు, 121 మీటర్ల వెడల్పుగల ప్రాకారం లోపల 24 మీటర్ల చదరపు గర్భాలయంతో నిర్మించబడిన ఆలయం లోపల 7.9 మీటర్ల కొలతలతోనూ, 3.95 మీటర్ల ఎత్తున శివలింగాన్ని ప్రతిష్ఠింపజేశాడు రాజరాజు. అంతకుముందున్న పల్లవులు ఎర్ర ఇసుక రాతి ఆలయాలను నిర్మించగా, చోళులు గ్రానైట్లు రాతిని ఎంచుకున్నారు. స్థానికంగా రాతిగనులు లేనందువల్ల, తంజావూరుకు






The hollow interior of the Thanjavur Viman Temple, a view from below, right from Garbha Griha

వాడారనే విషయంగా కొన్ని పరిశోధనలు జరిగాయి. తంజావూరు ఆలయ శిఖరంలో మొత్తం 17,000 క్యూబిక్ మీటర్ల గ్రానైటు రాయిని వాడారని పరిశోధకులు తేల్చారు. ఒక్క గర్భాలయంతో పాటు దానిమీదున్న విమానం బరువు 6 వేల టన్నులు.

ఈశాన్యంగా 45 కి.మీ. దూరం నుంచి రాతిని సేకరించి, కావేరీ నీటి ద్వారానూ, ఎడ్లబళ్ళ మీదా తరలించారనీ చెబుతుంటారు. జియోలజికల్ సర్వే ఆఫ్ ఇండియా రికార్డుల ప్రకారం, తిరుచ్చిరాపల్లికి ఆగ్నేయంగాగల మన్మలై అనే చోటు నుంచి, రాతిని తరలించారు. తిరువెళుంబూరు రాతి గనులకు దగ్గరగా గల మన్మలై నుంచి రాతిని తరలించిన ఆధారాలు దొరికాయి. కావేరీనదిపై కీరికాళ చోళుడు నిర్మించాడని చెబుతున్న ఆనకట్టకు ఈ రాతి గనులు దగ్గరగా ఉండటాన, నదిపై ప్రవాహం ద్వారా రకరకాల ప్రయాణాలుగల రాళ్ళను తంజావూరుకు తరలించటం సులువైంది. మరికొంతమంది, తంజావూరులకు 45 కి.మీ. తిరుచ్చిరాపల్లి 35 కి.మీ. దూరంలోనున్న పడలూరులోని రాజమలై లేక రట్టమలై అనే చోటుగల జంట కొండల నుంచి తరలించారని పేర్కొన్నారు. తంజావూరు ఆలయ నిర్మాణంలో 6 మీటర్ల పొడవు, 2 మీటర్ల ఎత్తున్న రాళ్ళను, గోపుర ద్వారానికి 8.62 కి.మీ. ఎత్తున్న (17 టన్నులు) రాళ్ళను వినియోగించరు. ఆలయం, ప్రాకార గోడలు రెండు వరుసల రాళ్ళతో నిర్మించి, మధ్యలో మట్టి నింపారు. రాళ్ళను ఒక్క లోపలి భాగం తప్ప మిగతా అన్ని ప్రక్కలా చెక్కుకున్నారు. వెంట్రుక కూడా దూరనంత సన్నటి జాయింట్లతో ఒక రాయి పైన మరో రాయిని (సంధి) పూన్చారు. విమానం (శిఖరం)లో మాత్రం దాదాపు 25 అడుగుల పొడవున్న కొయ్య దూలాల్ని వాడారు. కావలసిన సైజులకు ముందుగానే చెక్కుకొని, గోడలపైకి ఎక్కించిన తరువాత, సరిగా పొందించటానికి అవసరమైన రీతిలో మళ్ళీ చెక్కేవారు ఇక గోడలమీద బొమ్మల విషయానికొస్తే గోడతో పాటు కొన్ని బొమ్మల్ని చెక్కినా, గూళ్ళ (కోష్టాలు)లో మాత్రం విడిగా చెక్కిన శిల్పాలను తెచ్చి ప్రతిష్ఠించారు. ఇక తంజావూరు బృహదీశ్వరాలయానికి మొత్తం ఎంత రాయిని

ఆలయ సముదాయంలోనున్న అన్ని కట్టడాలను కలిపి 50,000 క్యూబిక్ మీటర్లు అంటే 13,000 టన్నుల గ్రానైట్లు రాయిని వాడారు.

కట్టడాల వారీగా బృహదీశ్వరాలయంలో వాడిన రాళ్ళ వివరాల ఇలా ఉన్నాయి. ప్రధానాలయ శిఖరానికి 16,500, అర్ధమండపం, మహా మండపాలకు, 9,700, మొదటి ప్రాకారంలోని ప్రాకారం – ప్రాకార మండపానికి 12,900, పరివారాలయాలకు 1,700, గోపురం 2,800 రెండో ప్రాకారంలో ద్వారం, 5,100, చండికేశ్వరాలయం 300 – మొత్తం కలిపితే 49,000 టన్నుల బరువుగల రాతిని వినియోగించారు. తంజావూరు దేవాలయం సముదాయానికి వాడిన మొత్తం రాళ్ళతో 40 సగటు దేవాలయాలు నిర్మించవచ్చు. క్రీ.శ. 985–1044 మధ్య పాలించిన మొదటి రాజరాజ చోళుడు, అతని కుమారుడు మొదటి రాజేంద్రచోళుడు తంజావూరు బృహదీశ్వరాలయం, గంగైకొండ చోళపుర ఆలయాలతో కలిపి మొత్తం 80 దేవాలయలను నిర్మించి దక్షిణ భారత ఆలయం వాస్తు, శిల్పానికి ఎనలేని సేవచేశారు. క్రీ.శ. 850–1200 మధ్యకాలంలో పాలించిన చోళులు మొత్తం 300 దేవాలయాలను నిర్మించటం గమనార్హం.



డా. ఈమని శివనాగి రెడ్డి - స్థపతి
ది కల్చరల్ సెంటర్, విజయవాడ.
ఫోన్ : 984 859 8446.

# తెలుగు బెంగాలీ సాహిత్య సంబంధాలు

– ముకుంద రామారావు



రవీంద్రనాథ్ టాగూర్

బెంగాలి సాహిత్య ప్రస్థానం, బెంగాలి తెలుగు సాహిత్య సంబంధాలు, పరస్పర ప్రభావాలు, వాటి జవాబుల అన్వేషణ – ఈ వ్యాసం. అయితే ఈ అన్వేషణ అంత సమగ్రం కాకపోయినా, రేఖామాత్రంగా అయినా, ఈ విషయాలన్నింటినీ స్పృశించటానికి చేసిన ప్రయత్నమే ఇది. వీటి పరిశీలనలోకి వెళ్లకముందు, ఒక విషయాన్ని గుర్తు చేస్తాను. ఏ రెండు భాషల సాహిత్యాలు ఒకేలా ఉండవు. దేనికుండే ప్రాశస్త్యాలు దానికుంటాయి. అక్కడి సాహిత్య సంపద, ప్రాంతం, ప్రకృతి, ఆచార వ్యవహారాలు, సంఘర్షణ, ఇలా ఎన్నో సాహిత్యానికి మార్గ నిర్దేశం చేస్తాయి. అలా అని, అవి పూర్తీ భిన్నంగా ఉంటాయనీ చెప్పలేం. మానవీయత, ఆనంద విషాదాలు, ప్రకృతి ప్రేమ లాంటివి ఎన్నో, అన్ని భాషల్లోనూ ఒకేలా అనిపిస్తాయి. చెప్పే పద్ధతి వేరైనా, చెప్పేది చాలావరకు ఒకటిగానే అనిపిస్తాయి. అవి కాలంతోగాని, ప్రాంతంతోగాని పెద్ద మార్పుల్లేనివి.

**ముందుగా బెంగాలి సాహిత్య ప్రస్థానం గురించి :**

బెంగాలీ సాహిత్యాన్ని మూడు భాగాలుగా విభజిస్తారు. పురాతన యుగం (950–1350), మధ్య యుగం (1350–1800), ఆధునిక యుగం (1800–ఇప్పటి వరకూ). పురాతన యుగంలో చార్యపదులు, సిద్ధులు, సిద్ధాచార్యుల ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. వీరు అస్సాము, బెంగాలు, బీహారు, ఒరిస్సా ప్రాంతానికి చెందిన వారు. 1050–1200 మధ్య కాలంలో లభించిన, 48 చార్య కవితలు, పురాతన యుగానికి ప్రాతినిధ్యం వహించేవిగా పేర్కొంటారు. ఇవి ఎక్కువగా ఆధ్యాత్మిక బౌద్ధ గీతాలు. మధ్య యుగంలో మతంమీద ఆధార పద్ద, వివరణాత్మక శైలిలో రాసిన సాహిత్యమే ఎక్కువగా కనిపిస్తుంది. క్రిత్తివాస్ రామాయణం, బారు చండిదాసు శ్రీక్రిష్ణకీర్తన్, బ్రిందావన్ దాస్ చైతన్య మహాప్రభు జీవిత చరిత్ర మొదలైనవి. 16 వ శతాబ్దానికి దేవతారాధన, వైష్ణవ ప్రచార ప్రాప్తి లో భాగంగా సంగీత ప్రధానమైన కవిత్వమొచ్చింది. బెంగాలీ సాహిత్య మూలాలు కవిత్వంలో ఎక్కువగా కనిపిస్తాయి. బౌల్ గా పిలవబడే వీధి గాయకుల, జానపద గాథలు, మార్మిక కవిత్వం, సంగీతం అక్కడి సాహిత్యాన్ని సుసంపన్నం చేసాయి. అందరికీ తెలిసిన టాగూరుమీద వీరి ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. 19 వ శతాబ్దం చివర్లో, 20 వ శతాబ్దం మొదట్లో, ఆధునిక బెంగాలీ సాహిత్యానికి బలమైన పునాదులు ఏర్పడ్డాయి. బెంగాలీ మాతృకగా ఆంగ్లేయులు, భారతీయ భాషలు నేర్చుకునేందుకు వీలుగా సాగిన బృహత్తర ప్రయత్నం (ఫోర్ట్ విల్లియం కళాశాల పండితుల ద్వారా) బెంగాలీ వచనానికి అనేక విధాల పనికొచ్చింది. 1814లో, రాజా రామ మోహనరాయ్ (1774–1833) రంగ ప్రవేశం, బెంగాలీ సాహిత్యాన్ని ఒక మలుపు తిప్పింది. 1815 లో వీరు స్థాపించిన సాంస్కృతిక సంస్థ ఆత్మీయసభ, వీరి సాహిత్య కృషికి మరింత సహాయపడింది. మైఖేల్ మధుసూదన్ దత్తా (1834–1873), బంకించంద్ర చటర్జీ (1838–1898) ఈ ఆత్మీయసభలో ముఖ్య సభ్యులు. మధుసూదన్ దత్తా మొదటిసారి పాశ్చాత్య ప్రభావంతో, రాసిన కవిత్వం (మిల్టన్ పారడైస్ లాస్ట్ ఆధారంగా) రాసిన కావ్యం మేఘనాథ్ వధ, విశేష ప్రాచుర్యం పొందింది. విప్లవ భావాలుగల బెంగాలీ సాహిత్యానికి ఆద్యుడు నజ్రుల్ ఇస్లాం అనే చెప్పుకోవాలి. వారి నజ్రుల్ గీతాలు,

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Misimi+December+2016**

* * *